క్లుప్తంగా

సుఖ సంతోషాలతో రంజాన్ జరుపుకోవాలి

–ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



నాయుడుపేటటౌన్: రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మానవతా విలువలకు అద్దంపట్టే విధంగా ముస్లింలు 40 రోజులు ఉపవాసాలు పాటించారని, వారి కుటుంబాలతోపాటు ముస్లింలందరూ సంతోషంగా రంజాన్ జరుపుకోవాలన్నారు

కూర్మావతారంలో స్వామివారు



సూళ్లూరుపేట: పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వెలసియున్న సీతారాముల ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రెండో రోజు స్వామివారు కూర్మావతారంలో భక్తులను కటాక్షించారు. బుధవారం రాత్రి స్వామివారికి విశేషపూజలతో పాటు ఇస్కాన్ టెంపుల్ వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ కారంచేటి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

కూలీల సంఖ్య పెంచండి



కూలీలతో మాట్లాడుతున్న వెంకట్రావ్

రాపూరు: ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని డ్వామా పీడీ వెంకట్రావ్ ఆదేశించారు. మండలంలోని నవాబుపేటలో జరుగుతున్న ఉటగుంట పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున పనులకు వచ్చే కూలీలు ఉదయం 6 గంటల నుంచి 10.30లోపు పనులు ముగించుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీఓ సుబ్బరాయులు ఉన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

డక్కిలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. డక్కిలి ఫ్లయింగ్ స్క్వాడ్ జగదీష్ ఆధ్వర్యంలో వెంకటగిరి–రాపూరు జాతీయరహదారిలోని లింగసముద్రం వద్ద బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు.

కనిపించిన నెలవంక


–ఆనందంలో ముస్లింలు



మసీద్ వద్ద ముస్లింలు

గూడూరురూరల్: నెలవంక కనిపించడంతో 40 రోజుల ఉపవాస ప్రార్థనలు ముగించేందుకు ముస్లింలు సిద్ధం అవుతున్నారు. బుధవారం ఆకాశంలో నెలవంక కనిపించడంతో గూడూరులోని జామియా మసీద్‌లో ముస్లింలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు హత్తుకుని ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గురువారం ఆయా ప్రాంతాల్లోని మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు మసీద్ కమిటీ సభ్యులు తెలిపారు.

మానసదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



అన్నదానం చేస్తున్న దాతలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అగ్రహారపేటలో ఉన్న మానసదేవి ఆలయం వద్ద బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం కార్యాక్రమం నిర్వహించారు. ఉభయదాతలు మారాబత్తిన లక్ష్మీనారాయణ, సునీల్‌కుమార్, ఒట్టు సురేష్, ఆలయ ధర్మకర్త చలంబేటి వాసు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మీ సేవకుడిగా వచ్చా..ఆశీర్వదించండి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- అడుగడుగునా నేదురుమల్లికి బ్రహ్మరథం



ప్రచారం నిర్వహిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం: మీ సేవకుడిగా వచ్చా నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. బుధవారం ఆయన గిద్దలూరు, ఊటుకూరు, దేవరవేమురు, కట్టుబడపల్లి, తురిమెర్ల, ఆదూరుపల్లి , ఇసుకపల్లి, గోవిందపల్లి, పరసారెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆయనకు అడుగడుగుగా హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ప్రజలు స్వాగతం పలికారు. ప్రతిగ్రామంలో రోడ్డుషోగా సాగిన ప్రచారయాత్రలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ముందుగా ఆయన కట్టుబడిపల్లిలో పోలేరమ్మను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తురిమెర్ల, అనంతమడుగు గ్రామాల నుంచి 200 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నేదురుమల్లి మాట్లాడుతూ తాను మీకు సేవ చేసేందుకే వచ్చానని ఎమ్మెల్యేగా తనను, తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలింపించాలని ఆయన కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వెంకటగిరి నియోజకవర్గాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేస్తానన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుని సంక్షేమ పాలన కొనసాగించుకుందామని ఈసందర్భంగా తెలిపారు. మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వరదబల్లి ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, గజ్జల రాఘవరెడ్డి, కమ్మం విజయభాస్కర్‌రెడ్డి, పాలబాక రాఘవరెడ్డి, ఆదిశేషయ్యనాయుడు, పద్మనాభ రెడ్డి, గోపాల్‌రెడ్డి, బట్టేపాటి దయాకర్‌రెడ్డి, వల్లూరు సాయిమోహన్‌రెడ్డి, తిరకాల ప్రసాద్, జడపల్లి మల్లికార్జున్, శేఖర్‌గౌడ్, రాధాకృష్ణారెడ్డి, పాకీరు ప్రసాద్, విశ్వనాథం పాల్గొన్నారు.



పూలు చల్లి నేదురుమల్లికి ఘనస్వాగతం పలుకుతున్న కట్టుపల్లి వాసులు

అండగా ఉంటా.. ఆదరించండి



ప్రచారంలో మేరిగ మురళీధర్‌తో నేతలు

–ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరురూరల్: అన్ని వర్గాలకు అండగా ఉంటున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మళ్లీ మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించేలా ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని గూడూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. పట్టణంలో బుధవారం రాజావీధిలోని వ్యాపార సంస్థల యజమానులు, దుకాణదారులు, గోల్డ్‌స్మిత్‌లతో ఆయన మమేకం అయ్యారు. అంతకుముందు రాజావీధిలో వెలసియున్న ప్రసన్న వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన నాయకులతో కలిసి ప్రతి దుకాణాంలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు పలు సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. 13న పట్టణంలో రెండు వేల బైక్‌లతో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేపట్టేందుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రతి మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి చర్చించిన అనంతరమే ప్రచారం చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో ముస్లింలను కలిసి వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు ఊటుకూరు యామిని, ఎంపీపీ బూదరు గురవయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, నేతలు చేవూరు విజయమోహన్‌రెడ్డి, నాశిన నాగులు, వాయిగుండ్ల నాగరాజు, సతీష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గిరిబాబు, రమేష్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బాబురెడ్డి, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, అల్తాఫ్, మురళీ, రాఘవరెడ్డి, గోపియాదవ్, అన్వర్‌బాషా, రూపేష్‌రెడ్డి అజీజ్‌ఖాన్, కోదండ రామయ్య పాల్గొన్నారు.



రాజావీధిలో దుకాణ యజమానులను ఓటు అభ్యర్థిస్తున్న మేరిగ మురళీధర్

పోలింగ్ ఏర్పాట్లపై సమీక్ష

తడ: పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, పోలింగ్ సమయంలో సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై బీఎల్‌ఓలతో తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ బుధవారం సమీక్ష నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని, ఎన్నికల సామగ్రిని తరలించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వంటి విషయాలపై సమీక్షించారు.

నేడు బాలాయపల్లిలో నేదురుమల్లి ప్రచారం

బాలాయపల్లి (డక్కిలి): వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ షోలు, ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి బుధవారం తెలిపారు. సిద్ధాగుంట, నిడిగల్లు, ఊట్లపల్లి, గాజులపల్లి, కాలగంద, కాట్రగుంట, అరిగేపల్లి, కయ్యూరు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

కండలేరులో 7.848 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం 7.848 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 270 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



వెంకటగిరి: ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



పెరియవరంలో నేతల ప్రచారం

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 24వ వార్డులో, పెరియవరం ఎస్టీ కాలనీలో బుధవారం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, నేతలు కసరు వెంకటసుబ్బయ్య, యారవ రాధ, దొంతువాసు, అమర్నాథ్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, మునిరామ్, రమణ, విజయబాబు, నరసింహులు, సుబ్రమణ్యం పాల్గొన్నారు. పెరియవరం ఎస్టీ కాలనీలో ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ జలగం కామక్షి, నేతలు సుబ్రమణ్యంనాయుడు, సురేష్, దాసరి ప్రకాశం, సోమశేఖర్, వెంకటేష్, దామోదర్, సిద్ధప్పరెడ్డి రవి, ప్రకాష్ వైఎస్సార్‌సీపీ పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: మండలంలోని కుప్పాయిపాళెం, వెంకటేశ్వరపురం ఎస్టీ కాలనీలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ సీహెచ్ సుజాత, కె.బాలకృష్ణ, ఉదయ్, వి. చెంచయ్య, డి. రవీంద్రారెడ్డి, ఎం నారాయణరెడ్డి, జి.శ్రీనివాసులునాయుడు, ఎస్ కొండయ్య, ఎం ప్రభాకర్, బి రమేష్‌రెడ్డి, ఆర్ చిరంజీవి, మాధవనాయుడు, ఎస్ చెంచయ్య, వేణునాయుడు, శ్రీనివాసులురెడ్డి గోవర్ధన్‌నాయుడు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నాయుడుపేటలో వైఎస్సార్‌సీపీ నేతల పూజలు

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా తిరిగి కిలివేటి గెలవాలని వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం స్థానిక విజయగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం సమీపంలో 1,001 కొబ్బరికాయలు కొట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, నేతలు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జునరెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు కన్మణి, గంధవళ్లి సిద్ధయ్య, మెస్ భాస్కరరెడ్డి, ఎన్‌సీఆర్, కే చెంచయ్య, దారా రవి, కె.అశోక్‌కుమార్, చంద్రారెడ్డి, షేక్ షబ్బీర్, రహతూల్లా, పి. రాహుల్, సి.వెంకటేశ్వర్లు, ఏ.బాబు, ఆర్ శేఖర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



దక్కిలిలో నేతల ప్రచారం

వెంకటగిరిలో..

వెంకటగిరి: మండలంలోని లాలాపేట, దాచెరువు, నీలకంఠపురం, పాళెంకోట గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, బీసీ నేత బొలిగర్ల మస్తాన్ యాదవ్, నేతలు సదారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రత్నయ్య, మురళి, తిరుమల, రాజారెడ్డి సాయిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



నాయుడుపేట: ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న నేతలు



వెంకటగిరి: ప్రచారంలో నేతలు

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



పార్టీలో చేరిన నేతలతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- సూళ్లూరుపేట కంచుకోట అని నిరూపిద్దాం
- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: సూళ్లూరుపేట నియోజవర్గంలో వైఎస్సార్‌సీపీ మళ్లీ విజయకేతనం ఏగురవేసేలా కలిసికట్టుగా కృషిచేసి పార్టీకి కంచుకోట అని నిరూపిద్దామంటూ సూళ్లూరుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మండలంలోని పండ్లూరు గ్రామం వద్ద ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం ఓజిలి మండల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఎన్నికల రణరంగంలో ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వకుండా అందరం కలిసికట్టుగా ఉండి వైఎస్సార్‌సీపీ సత్తా ఏమిటో చాటి చెబుదాం అన్నారు. పేదల పక్షాన సీఎం జగన్ ఉన్నారని, కూటమి పేరుతో ప్రతిపక్ష పార్టీలు గుంపులుగుంపులుగా వస్తున్నాయని వారికే ప్రజలు గుణపాఠం చెప్పేలా ముందుకు సాగుదాం అంటూ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్‌రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణమ్మ, వైస్ ఎంపీపీలు ప్రసాద్ నాయుడు, మీనాక్షి, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, నేతలు ముమ్మడి సుబ్బారావు యాదవ్, దేశిరెడ్డి హరినాథ్‌రెడ్డి, ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి, మనోహర్‌రాజు, వెంకట సుబ్బారాజు, ఎద్దల రాజా రామిరెడ్డి, పాలూరు వేణురెడ్డి పాల్గొన్నారు.

సగటూరు టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ఓజిలి మండలం సగటూరు గ్రామానికి చెందిన టీడీపీ నేతలు బెల్లం కృష్ణమనాయుడు, సగటూరు రామకృష్ణ వారి అనుచరులతో కలిసి గురువారం ఎమ్మెల్యే కిలివేటి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవయ్య

ప్రార్థనలకు ఈద్గా ముస్తాబు



రాపూరులో ముస్తాబైన ఈద్గా

రాపూరు: రంజాన్ పర్వదినాన్ని నేడు గురువారం నిర్వహించనున్న సందర్భంగా స్థానిక ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ముస్లింలు పెద్దపీర్ల చావడి నుంచి ఈద్గాకు పురవీధుల్లో ప్రార్థనలు చేసుకుంటూ ఈద్గా వద్దకు చేరుకుని ప్రార్థనలు నిర్వహిస్తారని మత పెద్దలు తెలిపారు.



జామియా మసీదు వద్ద ఏర్పాట్లు

రంజాన్‌కు ముస్తాబైన మసీదులు

నాయుడుపేటటౌన్: నెలవంక కనిపించడంతో ముస్లింలు రంజాన్ పండుగను నేడు గురువారం నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణంలోని పలు మసీదుల్లో ఈదుల్ ఫితర్ నమాజును సామూహికంగా జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు పలు చోట్ల మసీదులను విద్యుద్దీపాలంకారణాలతో ముస్తాబు చేశారు.

నిబంధనలు తప్పక పాటించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ



హాజరైన బీఎల్‌ఓలు

నాయుడుపేట: ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికారులు చెప్పిన సూచనలను బీఎల్‌ఓలు తప్పక పాటించాలని మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలం, అర్బన్ పరిధిలోని బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ ఎంకే ఖాజా మొహిద్దీన్ ఉన్నారు.

15 నుంచి చేపల వేట నిషేధం

చిల్లకూరు: ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలో చేపల వేట నిషేధమని ఎఫ్‌డీఓ రఘుబాబు తెలిపారు. మండల కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. చేపల సంతానోత్పత్తి సమయం కావడంతో ప్రభుత్వం వేటపై నిషేధం విధించిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని ఈసందర్భంగా హెచ్చరించారు. దీనిని అతిక్రమించి చేపల వేటకు వెళ్లినట్లు గుర్తిస్తే సంబంధిత బోటు యజమాని లైసెన్స్ రద్దుతోపాటు హెచ్‌ఎస్‌డీ ఆయిల్ కార్డు, మత్స్యకార భరోసాకు అర్హత కోల్పోతారని పేర్కొన్నారు.

హనుమంతునిపై శ్రీరాముని తేజసం



తిరుపతి కల్చరల్: శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై కొలువై తేజో విలాసంతో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు నడుస్తుండగా, భజన బృందాల భక్తి సంకీర్తనల నడుమ కోలాటం, భజనలతో సాగుతుండగా స్వామివారి వాహన సేవ కోలాహలంగా సాగింది. అడుగడుగునా భక్తులకు కర్పూర నీరాజనాలు పలికారు. వాహన సేవ అనంతరం ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి గజవాహన సేవ వేడుకగా నిర్వహించారు. గజవాహనాన్ని అధిరోహించిన రాములవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. నేడు గురువారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహన సేవలు నిర్వహించనున్నారు.